# నీకు తెలుసా....

# ఆయన ఎవరు?

“దేవుడు ఎవరు?” అనే ప్రశ్న అన్నిటికంటె అత్యంత ప్రాముఖ్యమైనది. దేవుడు ఎవరనే విషయంలో విభిన్నమైన అభిప్రాయాలున్నాయి. “దేవుడు లేడు” అని కొందరు వాదిస్తారు. అనగా ఉన్నదంతా భౌతిక విశ్వమేనని ప్రకృతి అధ్యయన కర్తలు చెప్తారు. “నిన్ను నీవు తెలుసుకోవడమే నీలో ఉన్న దేవున్ని తెలుసుకోవడము” అనగా స్వయమే దేవుడని కొందరు ప్రకటిస్తారు. “దేవుడే సమస్తము, సమస్తము దేవుడే” అని మరి కొందరు అంటారు. దేవుడు విగ్రహాల్లో, జంతువుల్లో, ప్రకృతిలో ఉన్నాడని వారి భావము. “దేవుడు మహాద్భుత శక్తి” అని కొందరు ప్రతిపాదిస్తారు. అనగా ఆయన్ని ఒక వ్యక్తిగా కాదు గాని శక్తిగా పరిగణిస్తారు.

అంతే గాక, “అసాధారణమైనవాడే దేవుడు” అని మరికొందరు చెబుతారు. అనగా జ్ఞానంలో, శక్తిలో, నైతిక విలువల్లో అసాధారణంగా కనిపించే ఏ వ్యక్తినైనా దేవునిగా చూస్తారు. “దేవుడు ఒక్కడే కాని అనేక రూపాల్లో ఉంటాడు” అనగా అనేక దేవతలు ఉంటారని కొందరు భావిస్తారు. “దేవుడు మానవులకు అర్థంకాని అతీంద్రియుడు” అని కొందరు పేర్కొంటారు. అనగా దేవుడు అనేవాడు తెలుసుకొనలేని వ్యక్తి అని సందేహకులు చెబుతారు.

తెలుసు కాని, పాపం వలన సకల మానవాళి, దేవుని నుండి వేరైనారు. విచారకరంగా, పాప స్థితిలో ఉన్న మానవుడు ఈ అద్భుతమైన దేవుని గురించిన దైవిక జ్ఞానాన్ని, సంబంధాన్ని కోల్పోయాడు. సత్యం గురించిన జ్ఞానాన్ని మానవుడు అర్థం చేసుకోకుండా గ్రుడ్డివాడయ్యాడనుటకు లోకంలోని జారత్వం, హింస, సత్య వంచన, మోసం, ద్వేషం, అన్యాయం, స్వార్థం అనునవే రుజువులుకావా?

మనుష్యులంతా పాపులై దేవుని నుండి వేరు చేయబడ్డారనేది మనము తెలుసుకోవాల్సిన సత్యం. అయినప్పటికి, మానవుల పట్ల తనకున్న అమితమైన ప్రేమ వలన దేవుడు మనిషిగా వచ్చాడు. ఆయనే యేసు క్రీస్తు. ఆయన మన పాపాల కోసం శ్రమపడి సిలువ మీద తన రక్తాన్ని చిందించి, తుదకు మన కోసం తన ప్రాణాన్ని అర్పించాడు. అదే అంతం కాదు. ఆయన సమస్త లోకానికి రక్షకుడని రుజువుపరచడానికి ఆయన మూడవ రోజున తిరిగి లేచాడు.

ప్రజలు అంతర్గత ఖాళీతనం, ఆత్మీయ గ్రుడ్డితనం, పాపం వలన కలిగే నిత్య నాశనం నుండి రక్షించబడడానికి తమ పాపముల విషయంలో మారుమనస్సు పొంది తనను నమ్మాలని వారిని ఆదేశించాడు. ఒకవేళ నీకిష్టమైతే, నీ హృదయంలో నీ యొక్క సృష్టికర్త, రక్షకుడు మరియు నీ ఏకైక నిరీక్షణకర్తయైన యేసునకు మొఱ్ఱపెట్టు. ఈ సత్యం మీద దృష్టి పెట్టు. నిత్యజీవానికి నడిపించే సరైన నిర్ణయాన్ని తీసుకో!

**SPACE FOR CONTACT :**

అయినా "దేవుడు ఒక భిన్నమైన వ్యక్తి; ఆయన సృష్టించబడిన ప్రతి దాని నుండి ప్రత్యేకముగా వున్నాడు" అని కొందరు వాదిస్తారు. అనగా ఆయన అందనివాడు అని భావిస్తారు.

అనేక మతాలు, సిద్ధాంతాలు, నమ్మకాలు దేవున్ని వివిధ విధాలుగా నిర్వచించే వాటన్నిటికి అనుచరులుండటం మనం చూస్తాం. ఈ భిన్నత్వంలో ఏకత్వాన్ని తెచ్చే ప్రయత్నంలో కొందరు ఇలా చెబుతున్నారు: "ప్రతి ఒక్కటి సత్యమే; ఏది తప్పు కాదు. వేర్వేరు నమ్మకాలున్నాయి. అయినా అవి ఒకే దేవుని వద్దకు నడిపిస్తాయి." ఆకర్షణీయంగా కనబడుతున్న ఈ అభిప్రాయము నిజమేనా?

ప్రతి ఒక్కటి సమానంగా సత్యమని ప్రతిపాదిస్తే ప్రతి ఒక్కటి సమానంగా అసత్యం అని కూడ వాదించవచ్చు. ఇదియేగాక, ఒకటి సత్యమని లేక అసత్యమని దేనిపైన ఆధారపడి చెప్పగలము?

ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అతి గొప్ప సమస్య దేవుని జ్ఞానాన్ని గురించిన అజ్ఞానమే. దేవుని స్వభావాన్ని గురించిన తప్పుడు సిద్ధాంతం నిస్సందేహంగా తప్పుడు అభిప్రాయాలకు నడిపించి, దేనినైనా దేవునిగా చేస్తుంది. ఏది ఏమైనా దేవుని యొక్క గొప్ప లక్షణాలను గురించి సత్యాలను అన్వేషిస్తే అది దేవుడు ఎవరో తెలుసుకోవడానికి మనకు సహాయపడుతుంది.

ఈ అనంతమైన విశ్వాన్ని దృష్టిలో పెట్టుకొంటే దేవుడు సమస్త ఉనికికి సృష్టికర్తయై ఉండాలి. మనిషికి తెలిసినవన్నీ పరిమితమే, చివరికి తాను కూడ పరిమితుడే. గనుక సృష్టికర్తయైన దేవుడు ఉన్నతుడు మరియు అనంతుడై యుండాలి. మానవుని జ్ఞానం మరియు శక్తి సామర్థ్యాలన్నియు పరిమితమైనవే కాబట్టి దేవుడు సర్వజ్ఞాని మరియు సర్వశక్తిమంతుడై యుండాలి.

మానవుడు సమయం, ప్రాంతం చేత పరిమితం చేయబడ్డాడు కాని ఉన్నతుడైన దేవుడు నిత్యత్వము గలవాడై సమయం, ప్రాంతం చేత బంధింపబడనివాడు. మంచి, చెడు పోరాడే లోకంలో పరిమితుడైన మానవుడు నివసిస్తున్నాడు కాని దేవుడు ఈ పరిధులకు అతీతముగా జీవిస్తూ స్వచ్ఛమైన ప్రేమ, దయ, కనికరం, ఓపిక, నీతి, పరిశుద్ధత, న్యాయం వంటి ఉన్నతమైన లక్షణాలను కలిగియుంటాడు. ఆయనే అత్యున్నతమైన సత్యమై యుండాలి.

కొంచెం ఆలోచించండి: మెడిసిన్ చదువకుండా ఏ వ్యక్తినైనా వైద్యునిగా ప్రకటిస్తామా? ఇంజనీరింగ్ ముగించకుండా ఇంజనీర్‌గా, వ్యవసాయం తెలియకుండా రైతుగా ఎవరినైనా ప్రకటిస్తామా? అలాగే పైన పేర్కొనబడిన అర్హతలు లేకుండా ఎవరినైనా దేవునిగా పరిగణించలేము.

విచారకరంగా, మానవుడు స్వయం-కేంద్రీకృతమైనాడు గనుక అతని స్వార్థం వలన దేవుని ప్రకాశమానమైన జ్ఞానం మసకబారింది. "దేవున్ని తెలుసుకోవడం" కంటే "నిన్ను నీవు తెలుసుకోవడమే" మరింత ప్రాముఖ్యంగా పరిగణించబడే యుగంలో మనం జీవిస్తున్నాము. స్వయం కల్పిత నమ్మకాలు మనిషికి గ్రుడ్డితనాన్ని కలుగజేసి సత్యాన్ని ఉన్నది ఉన్నట్లుగా చూడకుండా చేసాయి. కాని అన్నిటి కంటె మహోన్నతుడైన నిజ దేవుని అన్వేషించేలా దేవుని ఔన్నత్యము మనల్ని బలోపేతం చేస్తుంది.

మీ అభిప్రాయం ఏమిటి? ఎవరు పరిపూర్ణంగా అర్హులై యుంటారని భావిస్తున్నారు?

**దేవుడు తన్ను తాను బయలుపరచుకొన్న ఒక నమ్మదగిన సత్యం ఉంది.** దేవుడు స్వయం జీవి, సృష్టికర్త, అనంతుడు, సార్వభౌముడు, మార్పులేనివాడు, సాటిలేనివాడు, పరిశుద్ధుడు, ప్రేమా స్వరూపి, వ్యక్తిత్వము కలవాడు మరియు నిత్యుడు అని పరిశుద్ధ బైబిలు చెబుతుంది. కాబట్టి ఆయన మాత్రమే ఆరాధనకు, విధేయతకు యోగ్యుడు. ఒకప్పుడు మానవాళికి ఈ దేవుడు చాలా సన్నిహితముగా